నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 02 మార్చి 2025 | పేజీలు 8





## ఆర్థిక కష్టాలున్నా..
# హామీలు అమలు చేస్తున్నాం

- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్



పింఛన్ పింపిణీ చేస్తున్న మంత్రి టిజి.భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు మంచి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని బంగారు పేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా

మిగతా 2లో



# వైభవంగా ప్రారంభమైన
# గురు వైభోత్సవాలు

- ఘనంగా రాఘవేంద్రునికి పట్టాభిషేకం
- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్
- రాఘవేంద్ర ప్రశస్తి అవార్డు మంత్రికి ప్రదానం



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** దక్షిణ ప్రాంతంలో రెండో తిరుపతిగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో గురువైభోత్సవాలు శనివారం ఘనంగా ఆరంభం అయ్యాయి. ఈ ఉత్సవాలను రాష్ట విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ హజరు అయ్యారు. తెల్లవారుజాము నుంచి రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి తుంగభద్ర జలంతో నిర్మల విసర్జనసేవ చేసి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేశారు. బెంగుళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పూలతో స్వామి బృందావనానికి అలంకరించి మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. రాఘవేంద్రస్వామి పట్టాభిషేక మహోత్సవాలు ఉంజలసేవ మండపంలో శ్రీ మఠం పీఠాధిపతి ఆధ్వర్యంలో కన్నులవిందుగా జరిగాయి. ఈ పూజల్లో ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పాల్గొన్నారు. స్వర్ణమండపంలో ఉత్సవ మూర్తి ప్రహ్లదరాయులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, మంగళహారతి వంటి పూజలు చేశారు. అనంతరం వేదికపై పట్టాభిషేక మహోత్సవసందర్భంగా రాఘవేంద్రస్వామి బంగారు పాదుకలకు పూజలు స్వామి తలపై ఉంచి భక్తులు తిలకించారు. అనంతరం ప్రహ్లదరాయులను స్వర్ణ రథోత్సవంలో అధీష్టించి పూజలు చేశారు.

మిగతా 2లో





ప్రశస్తి అవార్డు అందుకుంటున్న నారాలోకేష్



రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేష్

# కమనీయం..పుష్పోత్సవం




అశ్వ వాహనంపై విహరిస్తున్న భ్రామరీ సమేత మల్లికార్జునుడు

- అశ్వవాహనంపై ఊరేగిన స్వామి అమ్మవార్లు
- శ్రీశైలంలో ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఇల కైలాసమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల చివరిరోజు శనివారం శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వార్లకు ప్రత్యేక పూజలు,అశ్వవాహ నసేవ నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవ నిర్వహించారు. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ప్రారంభమైన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా

మిగతా 2లో



# మహా పూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు



స్వామివార్లకు త్రిశూల స్నానాలు నిర్వహిస్తున్న దృశ్యం

- కన్నుల పండువగా త్రిశూల స్నానం
- కలశ జలాలతో స్వామివార్లకు అభిషేకం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు మహా పూర్ణాహుతితో ముగిశాయి. శనివారం వేదపండితుల వేద మంత్రాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, శాంతారాంభట్, హనుమంతరాయ శర్మలతో పాటు ప్రత్యేక వేదపండితుల వేదమంత్రాలతో ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డిచే మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలశ ఉద్వాసనలు పలికి ఉత్సవంగా తీసుకొని వచ్చి కలశ

మిగతా 2లో

## జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

- మొదటిరోజు 611 మంది విద్యార్థులు గైర్హాజరు
- పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత




విద్యార్థినీలను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు

# నేటి నుంచి ప్రారంభమైన
# రంజాన్ ఉపవాస దీక్షలు



సూర్య



# వైభవంగా ప్రారంభమైన గురు వైభోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



పూజల్లో పాల్గొన్న మంత్రి

ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ పాల్గొన్నారు. ఈ బంగారు, స్వర్ణ రథోత్సవాన్నిఅశేష జనుల మధ్య, మంగళవాయిద్యాలతో గోవింద నామ స్మరణంతో, మంత్రోశ్చరణ మఠం ప్రాంగణం చుట్టు ఊరేగించారు.

**శ్రీ రాఘవేంద్రులు అందరి గురువులు.. శ్రీ మఠం పీఠాదిపతి :** పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా మఠం పీఠాధిపతి మాట్లాడుతూ, అన్నివర్గాల ఆరాధ్యదైవం రాఘవేంద్రస్వామి అన్నారు. హిందూ, ముస్లీం, క్రైస్తవ మత భేదం లేకుండా అన్నివర్గాల ప్రజలు ఆదరించారన్నారు. అన్నివర్గాల ప్రజలు నేటికి పూజిస్తున్నారన్నారు.గురువుగా మంత్రాలయ క్షేత్రంలో కొలువైన రాఘువేంద్ర స్వాముల ఆశీర్వచనాలు అందరిపైన ఉంటాయనే నమ్మకం కలిగిన గురుదేవల వేడుకల్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ యువగళం పాదయాత్ర రాఘువేంద్రస్వామిని దర్శించుకున్నారన్నారు. విద్యావంతుడు, ప్రజ్ఞశాలి సౌమ్యుడని నారాలోకేష్‌ను కొనియాడారు. భవిష్యత్తులో



పీఠాధిపతితో కలిసి కారిడార్‌ను ప్రారంభిస్తున్న నారాలోకేష్

లోకేష్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం రాఘువేంద్రస్వామి గురువైభోత్సవాల్లో రాఘువేంద్రస్వామి ప్రశస్తి అవార్డును మంత్రి నారాలోకేష్‌కు ప్రధానం చేశారు. ముందుగా మంత్రి నారాలోకేష్‌కు మఠం ఆలయ సాంప్రదాయ ప్రకారం ఘనస్వాగతం పలికారు. ఆయనను మఠం పీఠాధిపతి శేషవస్త్రం కప్పి ఫలమంత్రాక్షలు ఇచ్చి మెమోంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాష, ఎస్పీ విక్రాంత్ పటేల్, జాయింట్ కలెక్టర్ నవ్య, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బి.టి. నాయుడు, టీడీపీ జిల్లా నాయకులు తిక్కారెడ్డి, ఎమ్మెల్యేలు దస్తగిరి, కె.ఈ శ్యాంబాబు, మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘువేంద్రరెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కె.ఈ ప్రభాకర్, రామకృష్ణారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దివాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మఠం ఎఏఓ మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, సురేష్, ఐపి నరసింహాస్వామి, వ్యాసరాజాచార్, డిఎస్పీ ఉపేంద్రబాబు, సిఐ రామాంజులు, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం..పుష్పోత్సవం..

(మొదటి పేజీ తరువాయి)

ముగిశాయి.ముందుగా అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లకు అశ్వవాహనసేవ నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంపై స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉంచి ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, వేదపండితులు పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంలో డప్పు వాయిద్యాలు, జానపద కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం జరిపారు.ఈ పుష్పోత్సవంలో శ్రీ స్వామి అమ్మవార్లను పసుపు చేమంతి, తెలుపు,చేమంతి, నీలం చేమంతి నందివర్ధనం,గరుడవర్ధనం, ఎర్రగన్నేరు,తెల్లగన్నేరు,మందారం, ఎర్ర



ఆస్టర్,నీలం ఆస్టర్,కాగడాలు, మల్లెలు, కనకాంబరాలు, ఎర్రగులాబీలు,పసుపు గులాబీలు, బహువర్ణ గులాబీ,ఊదా గులాబి మొదలైన 21 రకాలకు పైగా పుష్పాలతో విశేషంగాఆర్పించడం జరిగింది.అనంతరం ఉత్సవ మూర్తులకు అద్దాల మండపంలో (శయమందిరం)లో శయనోత్సవం నిర్వహించి చివరిగా స్వామి అమ్మవార్లకు ఏకాంత సేవ నిర్వహించారు.ఆయా పూజా కార్యక్రమాల్లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు,ఇతర ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

**శ్రీశైలంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు :** శ్రీశైలం క్షేత్రంలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ప్రారంభమైన మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు 11రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి.ప్రతిరోజు స్వామి అమ్మవార్లకు వివిధ రకాల వాహన సేవలు నిర్వహించారు. ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు లక్షలాదిగా తరలివచ్చి స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

# మహా పూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



ధ్వజఅవరోహణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

జలాలను శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు అభిషేకించారు. ఆలయంలోని రుద్రగుండం పుష్కరిణిలో త్రిశూల స్నానం పూజలను నిర్వహించారు. పుష్కరిణిలోని పంచలింగాలపై వివిధ చూర్ణాలతో వట్టి వేరుతో స్వామివార్లను అభిషేకించారు.



మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

అనంతరం ధ్వజ అవరోహణ కార్యక్రమాన్ని నిర్వహించి ఆవాహన దేవతలకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. దీంతో మహా శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. అనంతరం నాగవలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసప్రసాద్, ఆర్ఎస్ శ్రీను, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి కొత్త వాహన చట్టం అమలు

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** నేటి నుండి నూతన వాహన చట్టం అమలులోకి వస్తుందని ఎస్ఐ సునీల్ కుమార్ శనివారం తెలిపారు. నూతన మోటారు వాహన చట్ట నిబంధనలు ప్రకారం వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే వాహన చట్టం పెంచిన జరిమానాలు విధించబడతాయని ఈ విషయాన్ని మండలంలోని వాహనదారులు గుర్తించి నిబంధనలు పాటించాలని తెలిపారు.

# ఆర్థిక కష్టాలున్నా..హామీలు అమలు చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీలో ఏమైనా ఇబ్బందులుఉన్నాయాఅనిఆయన లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని.. సమయానికి పింఛన్ అందజేస్తున్నారనిమహిళలు మంత్రితో చెప్పారు.అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సూపర్ 6 హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. దేశ విదేశాల్లోని పెట్టుబడిదారులు ఏపీవైపు చూసే పరిస్థితిని కల్పిస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రియ ల్ పాలసీ వల్ల ఏపీకి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కష్టపడుతున్నట్లు తెలిపారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలం దరూ ఓపికతో ఉండాలని కోరుతున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యస్. రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు





**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా 69పరీక్షా కేంద్రాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. నిమిషం ఆలస్యం అయినా అనుమతించమనే నిబంధనలు ఉండడంతో పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8గంటల నుంచే తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు చేరుకున్నారు. ఇంటర్ విద్యా శాఖ ఆదేశాల మేరకు ప్రతి పరీక్ష హాల్ నందు సిసి ఫుటేజ్‌ను ఏర్పాటు చేసి ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా జిల్లా,రాష్ట్ర ఇంటర్ బోర్డు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదిలావుండగా జిల్లా వ్యాప్తంగా 23,755మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 23,144మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 611మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్ బోర్డు ప్రాంతీయ అధికారి గురువయ్యశెట్టి మీడియాకు తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ ఘటనలు చోటు చేసుకోలేదని ఆయన వివరించారు. నిబంధనల ప్రకారం పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్‌ను అమలు చేశారు. విద్యార్థులు చిన్నపాటి కన్ఫ్యూజన్ నడుమ పరీక్ష కేంద్రాలకు కొంత ఆలస్యంగా వెళ్లారు. అధికారులు పరీక్ష కేంద్రాలపై అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని తల్లిదండ్రులు బాహాటంగానే విమర్శించారు. మరికొన్ని పరీక్ష కేంద్రాల వద్ద సరైన పార్కింగ్ వ్యవస్థ లేకపోవడంతో ప్రధాన రోడ్లపై ప్రైవేటు బస్సులను,టువీలర్లను నిలిపివేయడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది.

## నేటి నుంచి ప్రారంభమైన

# రంజాన్ ఉపవాస దీక్షలు

**కనిపించిన నెలవంక, శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు**

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** శుక్రవారం నెలవంక దర్శనంతో జిల్లా వ్యాప్తంగా శనివారం నుంచి ముస్లింల ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇస్లామిక్ సంవత్సరంలో రంజాన్ మాసా నికి చాలా ప్రత్యేకత ఉంది. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లింలు భావిస్తారు. అలాగే ఈ నెలలో నరకలోక ద్వారాలు మూసుకుని, స్వర్గలోకపు ద్వారాలు తెరుచుకుంటాయని వారు నమ్ముతారు.రంజాన్ నెలలో ముస్లిం లు ప్రత్యేక నమాజులు, తరావీహ్, తహజ్జుద్ నమాజులతో పాటు ముఖ్యంగా ఫిత్రా,జకాత్‌లు ముస్లిం ప్రజలు ఆచరిస్తారు.ఉపవాసంతో పాటు అల్లాహ్ ఆరాధన, దానధర్మాలు చేస్తారు.ఉపవాస దీక్ష మనిషిలో త్యాగం,కరుణ, సానుభూతి,ప్రేమను పెంచుతుందని మత గురువులు తెలుపుతున్నారు. అల్లాహ్ పై విశ్వాసాన్ని, భయభక్తులను, భక్తిశ్రద్ధలను తెలుపుకునేందుకు ముస్లింలు ఉపవాస దీక్షలు అత్యంత భక్తిశ్రద్ధలతో పాటిస్తారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు పాటిస్తూ ఐదుపూటలా నమాజుతో పాటు రాత్రి ప్రత్యేక తరావీహ్ నమాజులు ఆచరిచస్తారు. అర్ధరాత్రి దాటిన తరువాత పూట తహజ్జుద్ నమాజ్ పేరుతో లీనమవుతుంటారు.రంజాన్ నెల మూడు భాగాలుగా ఉండి చివరి పది రోజులలో ఎతేకాఫ్ (ఎవరితో మాట్లాడకుండా అల్లాహ్ ని ప్రసన్నం చేసుకోవడానికి) విధిగా పాటిస్తారు. అలాగే ధనవంతుడైన ప్రతి ముస్లిం దానధర్మాలకు అధిక ప్రధాన్యమిస్తారు. తమ ఆస్తిలో రెండున్నర శాతం తీసి పేదలకు పంచిపెడతారు. నెల రోజుల అనంతరం నెలవంక దర్శనంతో ఉపవాస దీక్షలను ముగించి రంజాన్ పండుగను జరుపుకుంటారు.రంజాన్ ఉపవాసం చేస్తూనే రోజులో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ రోజులో ఐదు సార్లు నమాజ్ చేస్తారు. రాత్రి 8.30 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య సమయంలో అంటే సహర్ నుంచి ఇఫ్తార్ సమయం వరకూ రోజులో ఐదు సార్లు నమాజు చేస్తారు. తరావీహ్ నమాజులో రెండు సార్లు ఖురాన్ చదువుతారు. ఈ నెల రోజుల్లో సఫిల్ చదివితే ఫరజ్ చదివినంత పుణ్యమని ఇస్లాం గ్రంథాల్లో ఉంది. రంజాన్ మాసం ముగిసిన తరువాత, ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు.ఇఈ నెల మొత్తం, ముస్లిం మతస్థులు రోజా అంటే ఉపవాసం ఉంటారు . ఎక్కువ సమయం అల్లాను ఆరాధించడంలో గడుపుతారు. ముస్లిం విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసం చాలా పవిత్రంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఈ నెలలో ప్రవక్త మహమ్మద్ సాహిబ్ 610వ సంవత్సరంలో లైలతుల్-ఖద్ర్ సందర్భంగా ఇస్లాం పవిత్ర గ్రంథం ఖురాన్ షరీఫ్‌ను అందుకున్నారు.

# చేనేత కార్మికుడు ఆదెన్న మృతి బాధాకరం

**ప్రభుత్వం తరపున రూ. 1.50 లక్షలు సహాయం**

**ఎమ్మిగనూరు - కోసిగి రహదారి ఏర్పాటుకు ప్రత్యేక నిధులు తీసుకొస్తా :- బీవీ**



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నివసిస్తున్న చేనేత కార్మికుడు మాదుగుండు ఆదెన్న వ్యక్తిగత, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యచేసుకోవడంబాధాకరమని,వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, కూటమి ప్రభుత్వం తరపున రూ. 1.50 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వ ర రెడ్డి తెలిపారు. శనివారం మృతి చెందిన ఆదెన్న కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతర ం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏ చేనేత కార్మికుల కు ఏ ఇబ్బందులు వచ్చినా పార్టీ అండగా నిలుస్తుందని భరోసాని చ్చారు. ఏ కష్టం వచ్చినా వారి కష్టంలో పాలు పంచుకుంటామని తెలిపారు. అలాగే ఎమ్మిగనూరు – కోసిగి రహదారి సమస్య కొన్ని ఇళ్ల నుండిఉందని, కోసిగి రోడ్డు ఒకపక్క మంత్రాలయం పరిధిలో, మరోపక్క ఆర్అండ్ బి పరిధిలో ఉందని, దీనిపై అమరావతిలో అధికారులతో చర్చించి ఈ రోడ్డుకు ప్రత్యేక నిధులు తీసుకొస్తామని తెలిపారు. అలాగే ప్రస్తుతానికి ప్రజలకు ఇబ్బందులు కాకుండా రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని పోలకల్ ఉన్నత పాఠశాల ను మండల ప్రతేకధికారిని శ్యామలమ్మ తో కలసి మండల అధికా రులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాగాణంలో చెట్టు కూలి విద్యార్థులు గాయపడిన చికిత్స పొందుతున్న సంగతి తెలిసిం దే అందులో భాగంగా శనివారం మండల ప్రతేకధికారిని శ్యామల మ్మ మండలఎంపీడీఓ, మండల విద్యాధికారినితోకలసి ప్రమాదం జరిగినప్రదేశాని పరిశీలించిఅందుకు కారణాలను తెలుసుకున్నారు. అనంతరంవిద్యార్థులతో మాట్లాడుతూ పదిపరీక్షలకు అందరు ఆత్మ విశ్వాసంతో సిద్ధంకావాలని, ఎవరు మానసికవత్తిడికిలోను కావద్దని సూచించారు. కష్టంతోకాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ ప్రమాద బాధిత



పాఠశాల తరగతి గదిలో విద్యార్థుల తో మాట్లాడుతున్న అధికారులు

విద్యార్థుల ఆరోగ్యం పరిస్థితి పై అరా తిశారు. ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్తో మాట్లాడి తెలుసుకోవాలన్నారు. ఇటు వంటి ప్రమాదాలు పునరావృతం కాకుం డా వుండాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. మండల ప్రతేకధికారిని శ్యామలమ్మ, ఎంపీడీఓ రాణెమ్మ, ఎంఈఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**SANTHIRAM COLLEGE OF PHARMACY (AUTONOMOUS)**
(Approved by PCI, New Delhi – Affiliated to JNTUA, Anantapuram)
NH 40, **NANDYAL** – 518501, AP.
**e-mail: principal.he@jntua.ac.in; Web:**srcpnandyal.edu.in

**STAFF RECRUITMENT NOTIFICATION**

The applications are invited from the eligible candidates for the posts of **Professors, Associate Professors and Assistant Professors** with **Pharmaceutical Chemistry, Pharmaceutical Analysis, Pharmacology, Pharmaceutics, Pharmacognosy and Pharm.D specializations**

Ø The Qualifications and experience & pay scale as per norms
Ø The candidates committed to professionalism, dynamism, research expertise with a sense of responsibility, discipline and competitiveness will be preferred.
Ø Interested candidates are requested to send their resumes and testimonials to principal.hc@jntua.ac.in within week of this notification.

Cont. No.: 9866308468 **PRINCIPAL**

## శ్రీశైలం ముఖద్వారం వద్ద కారు–బస్సు ఢీ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ముఖద్వారం వద్ద శనివారం ఉదయం ప్రమాదవశాత్తు కారు, బస్సు ఢీకొన్నాయి. ఆదోని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సున్నిపెంటకు వస్తుండగా.. తెలంగాణ వైపు నుంచి శ్రీశైలం వెళ్తున్న కారు ఢీ కొన్నాయి. కాగా ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపో వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కారు ముందు భాగం బాగా దెబ్బతినింది.



# కూటమి పాలనలో సీమ ప్రాజెక్టులపై శీతకన్ను

**★బడ్జెట్లో నిధులు కేటాయించ పోవడంపై సిపిఐ మండిపాటు**

**ఎమ్మిగనూరు, మేజర్న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రజెక్టులపై కూటమి పాలకులు శీతకన్ను వేశారని , అందుకేబడ్జెట్లో నిధులు కేటాయించడంవిస్మరించారని సిపిఐ నాయకులు రంగన్న, బాస్కరయాదవ్లు విమర్శించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి పాలకులు 2025- 26 ఏడాదికి కాను 3,22,359 కోట్ల నిధులు కేటాయించినా జిల్లాకు కేటాయింపులకు శూన్యం మిగించారని ఆరోపించారు. రెవిన్యూ లోటు, ద్రవ్య లోటు ఆస్తులు విక్రయించడం ద్వార లేదా అప్పు ల ద్వారా ఇంతపెద్ద మొత్తం పూడుస్తారా లేక ప్రజలపై ఆర్థిక భారం పెడతారా అని దుయ్యబట్టారు. ఇంత పెద్ద మొత్తంలో రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవ్వడానికి వేదావతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టులకు నిధులు అందించక పోవడం దారుణంగా ఉందన్నారు. జిల్లా వాసులు పంటలు పండక కరువులో అల్లాడుతున్నా , వలసలు వెల్లిపోతున్నా కూటమి పాలకులకు చీమ కుట్టినట్లు లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఉచిత బస్సు, నెలకు 1500 మహిళా శక్తి నిరుద్యోగబృతి, వంటి పథకాలకు ఎక్కడ నిధులు కేటాయించారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోబ్బార్, తిమ్మగురుడు, విజయేంద్ర, మల్లికార్జున గౌడు, నరసింహులు, నాగరాజు, రవి పాల్గొన్నారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది**

పేరు ఇమ్మానుయేలు వయస్సు 69 తండ్రి పేరు దానియేలు.
కర్నూలు జిల్లా వాస్తవ్యులు. డాక్యుమెంట్ నెంబర్ 7444/1985
ఇంటి నెంబరు 87-10 1368 రెవెన్యూ వార్డు హౌసింగ్ బోర్డ్ నేను
28/2/2025 ఇంటి దగ్గర నుండి అశోక్ నగర్ వెళుతుండగా రైల్వే
స్టేషన్ మార్గమధ్యంలో నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్లు
పడిపోయినాయి మళ్ళీ నేను వచ్చి దారి వెంట వెతికినా దొరకలేదు
సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో
ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.

**9030404342**

**మాదిగ అమరవీరుల త్యాగాలు వృధా కాలేదు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా జరిగిన పోరాటంలో అసువు లు బాసిన మాదిగ అమరవీరుల త్యాగా లు వృదాకాలేదని ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహదేవ్ అన్నారు.

## వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

బనగానపల్లె పట్టణంలో ప్రజల సౌకర్యా ర్థం చేపట్టిన అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనా ర్ధన్ రెడ్డి శనివారంనాడు పరిశీలించారు. చేపడుతున్న పనులన్నింటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బనగాన పల్లె పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజి పనులను పరిశీలించి డ్రైనేజి ద్వార వచ్చిన మురుగు జుర్రేరు వాగులో నిల్వ కుండా ప్రత్యామ్నాయంగా పట్టణంలో నిర్మిస్తున్న డ్రైనేజి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పట్టణంలోని ఆస్థానం వద్ద సీసీ రోడ్లు పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యతలో రాజీపడకుండా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ నాగశ్రీనివాసులు, ఆర్.డబ్ల్యు.ఎస్ సాయికృష్ణ, ఈ.ఒ.ఆర్డీ సతీష్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



డ్రైనేజి పనులను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

## ఆర్యవైశ్య అన్నదాన సత్రం నందు భక్తులకు అన్నదానం



భక్తులకు భోజనాలు వడ్డిస్తున్న తిరివీధి కుటుంబ సభ్యులు

**వెల్దుర్తిరూరల్, మేజర్న్యూస్ః** శ్రీకామేశ్వ రిసహిత బ్రహ్మగుండ పుణ్యక్షేత్రం నందు మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 26, 27, 28వ తేదిలలో మూడు రోజులపాటు ఆర్యవైశ్య అన్నదాన సత్రం అధ్యక్షులు కీశే. తిరివీధి మధుసూదన్ శెట్టి కుమారుడు తిరివీధి అమర్నాథ్శెట్టి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా టిఫిన్, మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో, మాఘమా సంలో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మగుండం క్షేత్రానికి వచ్చేటువంటి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు, అధికారులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తిరివీధి శకుంత లమ్మ, చక్రపాణి, సుంకయ్య, సత్యనారాయణ, సాయిశ్రీ, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

**-రూ.3కోట్లతో మండలంలో అభివృద్ధి పనులు**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** టీడీపీతోనే గ్రామాభివృద్ధి సాధ్యం అని టీడీపీ మండల కన్వీనర్ నజీర్సాహెబ్, ప్రధానకార్యదర్శి తిరుపతయ్యనాయుడు అన్నారు. శనివారం కులుమాల గ్రామం బీసీ కాలనీ యందు రూ. 15 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజి పనులకు భూమిపూజ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ హయాంలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఇప్పటికి మూడు కోట్లు రూపాయలతో మండలంలో సీసీరోడ్డు, డ్రైనేజి పనులు ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు గాను జలజీవన్ మిషన్ పనులు వేగవంగా జరిగేవిధంగా టీడీపీ అగ్రనాయకులు చేస్తూన్నా రని వారన్నారు. గ్రామాలలో మట్టి రోడ్డు లేకుండా సీసీ రోడ్డులను ఏర్పాటు చేయడమే టీడీపీ ధ్యేయం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, రాజేష్, చాంద్బాషా, బుడ్డన్న, బాషా, మోహన్రెడ్డి, దేవవరం, నాగన్న, హరికృష్ణ, వెంకటేష్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పనులకు భూమిపూజ చేస్తున్న టీడీపీ నాయకులు

# 16వ వార్డులో పరిశుభ్రత పనులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా స్థానిక 16వ వార్డులో శారదా కమిటీ పరిధిలోని తోహిద్ మసీదు వద్ద ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశుభ్రత పనులు చేపట్టడం జరిగిందని టీడీపి మాజీ కౌన్సిలర్ దాదా సాహెబ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త చెదారం అన్ని ంటిని మున్సిపల్ సిబ్బందితో శుభ్రత చేయించడం జరిగిందన్నారు. రంజాన్ సందర్భంగా మసీదులకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి అన్ని మసీదుల వద్ద అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నా రు. ఇందులో భాగంగానే మసీదుల వద్ద పరిశుభ్రత పనులను మున్సిపల్ సిబ్బంది చేయడం జరిగిందన్నారు. విద్యుత్, తాగునీటి వంటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పరిశుభ్రత పనులను చేయిస్తున్న మాజీ కౌన్సిలర్ దాదా

# మహిళలు,చిన్నారుల రక్షణే మా ధ్యేయం..!

**ః– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** మహిళలు,చిన్నారుల రక్షణే మా ప్రధాన ధ్యేయమని ఈ నెల 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాల వారోత్సవాల సందర్భంగా అన్ని స్టేషన్ల పరిధిలో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాల సందర్భంగా నగరంలోని దిశ పోలీస్స్టేషన్లో విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి స్టేషన్ పరిధిలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు, ర్యాలీలు,అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మెడికల్ క్యాంపు,ఓపెన్ హౌస్లు, మహిళా సహాయక కేంద్రాల పట్ల అవగాహన, పోలీసుల పనితీరు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలను వివరించినట్లు తెలిపారు. మహిళా చట్టాలు,ఫోక్సో యాక్ట్,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, గుడ్ టచ్..బ్యాడ్ టచ్.. పలు విషయాలపై వారం రోజుల పాటు మహిళలు,విద్యార్థినీలు,ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా స్టేషన్ల సిఐలు,ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ



పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** స్థానిక అమ్మవారి శాల వీధిలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శనివారం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ పెన్షన్ మాత్రం ఒకటవ తేదీకి కచ్చితంగా ఇస్తామని కూటమి ప్రభుత్వం భరోసా ఇచ్చిందన్నారు. ప్రభుత్వంలో బడ్జెట్ ఉన్న లేకున్నా ప్రజలకు ఒకటో తారీఖున పెన్షన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో సమయానికి పెన్షన్ ఇవ్వలేదన్నారు. వైసిపి నాయకులకు ఏమి చేయాలో తెలియక మీడియాలో నైనా కనబడితే గుర్తు ఉంటామని కనిపిస్తున్నారన్నారు. ప్రతిపక్ష హెూదాకు మీరు అనర్హులని ప్రజలు తేల్చి చెప్పారన్నారు. అసెంబ్లీలో సమస్యల గురించి మాట్లాడమంటే పేపర్లు చించేసి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వాకౌట్ చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. రాష్ట్రాన్ని మూడు రాజధానిలుగా విడదీసి ప్రాంతాల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం వైసిపి ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, టిడిపి నాయకులు జాఫర్ రెడ్డి, చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, సోముల శేఖర్ రెడ్డి, అలువాల చరణ్, శబరిష్ సత్యం, గుండామణి, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## కాల్వాబుగ్గలో వైభవంగా పూర్ణాహుతి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బ్రహ్మోత్సవాలలో శ్రీ స్వామి,అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు చేసి పూర్ణాహుతి నిర్వహించినట్లు ఈఓ మద్దిలేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కాటినేని నారాయణ, ఆలయ అర్చకులు, ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం.. గిత్త

**-: పూలవర్షంతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు -: పింఛన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**పగిడ్యాల మేజర్ న్యూస్ :** గత ఐదు సంవత్స రాలలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుం టుపడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకపక్క అభివృద్ధితో పాటు మరోపక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు.శనివారం రాష్ట్ర వ్యాప్తంగా మొద లైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పగిడ్యాల మండలపరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కు గ్రామ నాయకులు ప్రభుత్వ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి భాజా భజంత్రీల మధ్య పూలమాలవేసి ఘన స్వాగతంపలికారు. ఈసందర్భంగా ఫించన్ దారులతోఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం పనితీరు ఎలాఉందనిఏమైనాసమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం రూ, 4000 వేలు ఫించన్ పెంచాడని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడం మొదలెట్టాడని, సంక్షేమం తో పాటు అభివృద్ధి చేసి చూపిస్తున్నాడన్నారు.ప్రతి నెల 1వ తేదీ నందికొట్కూరు నియోజకవ ర్గంలో గ్రామాల్లో పింఛన్లు పంపిణీ ఒక పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. పగిడ్యాల మండల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, హేమ సుంద ర్ రాజు, నరసింహారెడ్డి,ఎంపీడీఓ సుమిత్రమ్మ, ఎస్సై శరత్ కుమార్ రెడ్డి,టీడీపి నాయకు లు పిక్కిలి నరసింహ ,జల్లి శ్రీను, తిక్క స్వామి ,డీజే అశోక్ , శ్రీనివాస్ గౌడ్ , విజయ్ పాల్గొన్నారు.

## పింఛన్‌దారులకు అండగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**



పింఛన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల, తహశిల్దార్ భారతి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** ఎన్నికల హామీలలో భాగంగా పించన్‌దారులకు పెంచుతామన్న రూ.4వేలు పించన్‌ను పెంచి 1వ తేదిన పించన్‌దారులకు ఇంటివద్దకే పించన్‌లు అందిస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పించన్ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి పించన్‌దారులకు పించన్‌లు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామానికి చేరుకొని గ్రామ చెరువును సందర్శించి, గ్రామ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ భారతి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మినారాయణయాదవ్, ఖాజాపీరా, గడ్డం అంకిరెడ్డి, గుడిపాడు వెంకటరెడ్డి, ఓబులేసు, సుధాకర్‌గుప్తా, మెట్టుపల్లి సుదర్శన్, సీమ సుబ్బారెడ్డి, పించన్‌దారులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులను ఉత్సాహ పరిచేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయం

**ః- కాల్వబుగ్గలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన మంత్రి,ఎమ్మెల్యే**



పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి జనార్ధన్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** రైతులను ఉత్సాహ పరిచేందుకు వృషభాలకు బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కాల్వబుగ్గలో వృషబాలకు పాలపండ్ల బండలాగుడు పోటీలను మంత్రి జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,నందికోట్కూర్ మల్లెల రాజశేఖర్‌లు ప్రారంభించారు. అనంతరం బుగ్గ రామేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ మద్దిలేటి, ప్రధాన అర్చకులు, ఉత్సవ కమిటీ చైర్మన్‌లు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందచేశారు. బండలాగుడు పోటీల్లో 13 జతల వృషభరాజులు పాల్గొన్నాయి. తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల గ్రామం ఎం అక్షరారెడ్డికి చెందిన వృషబాలు 5700అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతి రూ.1లక్ష, రెండో స్థానంలో నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామానికి చెందిన బీరంబుల్స్ బీరం సుబ్రమణ్యేశ్వర రెడ్డి వృషబాలు 5400అడుగుల దూరాన్ని లాగి రూ.80వేలు, మూడో బహుమతి నంద్యాల జిల్లా పెద్దకొట్టాల గ్రామానికి చెందిన బొరెడ్డి నారాయణరెడ్డి వృషబాలు 5384 అడుగుల దూరాన్ని లాగి రూ.60వేలు గెలుచుకున్నాయి. తర్వాతి స్థానాలకు రూ.40వేలు,రూ.20వేలు, రూ.వేలు, రూ.6వేలు, రూ.5వేలు నగదును యజమానులకు నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కెవి మధు,పాలకొల్లు సుధాకర్‌రెడ్డి,గుట్టపాడు మోహన్‌రెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, వేణు,బజారు, సుధాకర్,రామ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లె మండలంలో పింఛన్‌ల ద్వారా రూ.5.35కోట్లు పంపిణీ – మంత్రి బి.సి

**– వైసీపీ పాలనలో గ్రామ పంచాయితీలన్నీ నిర్వీర్యం**
**– బడ్జెట్‌పై విషం కక్కుతున్న వైసీసీ నేతలు**

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న ఉద్దేశంతో 3000వేల రూపాయల ఫించన్‌ను 4వేలు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారంనాడు ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్‌ల పంపిణీ కార్యక్రమంలో నందివర్గంలో పాల్గొని లబ్దిదారులకు ఇంటి వద్దనే ఫించన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె మండలంలో ఫించన్‌ల ద్వార దాదాపుగా 5.35కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలల కాలంలో 1వ తేదీనే 99శాతం ఫించన్‌లు లబ్దిదారులకు ఇంటి వద్దనే అందివ్వడం జరుగుతుందన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తూ ఎన్ని ఇబ్బందులున్నా 4వేల రూపాయల ఫించన్‌లను కొనసాగించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నేడు సంక్షేమం,అభివృద్ధి సమపాలనలో పరుగులు తీస్తుందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాలల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయకుండా ఐదేళ్లపాటు పంచాయితీలను నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు. అలాగే బడ్జెట్ కేటాయింపులో కూడా అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత కల్పించడం జరిగిందని కానీ వైసీపీ నాయకులు వారి పత్రికలో ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. వైనాట్ 175 అన్న వైసీపీకి 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్షంలో కూడా లేకుండా ప్రక్కన బెడితే నేడు ప్రజల తరపున అసెంబ్లీలో మాట్లాడకుండా ఇళ్లలో ఆఫీసుల్లో కూర్చోవడం సమంజసం కాదని వారు తెలిపారు.

**గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ :** జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద రాష్ట్ర పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నందివర్గం గ్రామంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు ఉమామహేశ్వరరావు, ఎంపిడిఒ రమణ, పాల్గొన్నారు.



ఫించన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఉగాదికి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తాం

**చేనేత కార్మికులకు రూ. కోటితో వీవర్స్ శాల ఏర్పాటు**
**రెండు నెలల్లో తల్లికి వందనం అందిస్తున్నాం**
**పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 'ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొనిటిడ్కోఇళ్లనులబ్ధిదారులకు అందజేస్తాం' అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక 26వ వార్డులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే బీవీ ఇంటింటికీ వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి శివన్న నగర్, మైనార్టీ కాలనీల్లో దాదాపు 5 వేల ఇంటి పట్టాలు అందజేస్తే.. ఆ తర్వాత 2014-19 తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోటిడ్కోగృహాలను నిర్మించడం జరిగిందన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం కేవలం వాటికి రంగులు వేసి కాలయాపన చేసిందని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా ఈ ఏడాది ఉగాది పండుగకు నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించి తీరుతామని ఎమ్మెల్యే బీవీ స్పష్టం చేశారు. ఇదే కాకుండా ప్రతి చేనేత కార్మికుడు మగ్గం వేసుకోవడానికి టిడ్కో గృహాల వద్ద ఎంపీ నిధులు రూ. కోటి రూపాయలతో వీవర్స్ శాల ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి సీఎం చంద్రబాబు నాయుడు సుపరిపాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వాంసాన్ని సరిచేయడమే కాకుండా ప్రతి రంగాన్ని గాడిలో పెట్టి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పట్టణంలో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి, వీవర్స్ కాలనీలోఉన్న మొత్తం8 రహదారులను సీసీ రోడ్డులుగా ఏర్పాటుకు సిద్ధం చేశామని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి తాగడానికి నీటి సదుపాయాలు, యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రెండు నెలల్లో తల్లికి వందనం నగదు ప్రైవేట్, ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందరికీ కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. మరోపక్క రైతన్నలకు అన్నదాత సుఖీభవ 20 వేలు, బీసీల కోసం ఆదరణ పథకం కింద పనిముట్లు ఇచ్చేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఎక్కడైనా ఒక్కరూపాయి కూడా కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచలేదని చెప్పారు. వార్డు, వార్డులు, పల్లె, పల్లెకు సీసీ రోడ్లు వేస్తున్నామన్నారు. గతంలో ఎమ్మెల్యే ఎప్పుడు కూడా ఎమ్మిగనూరు ప్రజలను పలకరించిన పాపానపోలేదని విమర్శించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని శివారు ప్రాంతాల్లో మైక్రో ఫిల్టర్, ట్యాంకర్ల ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, టీడీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

# AP TET Paper IIA

## Prevoius Paper (Held on 17/10/2024)

**1. కుడిచేతితో రాయగలిగిన వ్యక్తి ఎడమచేతితో కూడా రాయగలగడం**
1. అనుకూల బదలాయింపు
2. ద్విపార్శ్వ బదలాయింపు
3. ప్రతికూల బదలాయింపు
4. శూన్య బదలాయింపు

**2. పునఃస్మరణ, పునశ్చరణ, పునరభ్యసనంను ప్రోత్సహించే నియమం**
1. సంసిద్ధతా నియమం
2. ఫలిత నియమం 3. అభ్యాస నియమం
4. అవిరళ నియమం

**3. ప్రజాస్వామ్యం అనేది**
1. మూర్తభావన
2. ఆకార భావన 3. సాంఘిక భావన
4. అమూర్త భావన

**4. మిన్నోసోటా మల్టీఫెసిక్ పర్సనాలిటీ ఇన్‌వెంటరీ (ఎమ్ఎమ్‌పి) లో ప్రశ్నల సంఖ్య**
1. 10 2. 110
3. 505 4. 550

**5. ఎన్ఆర్‌బిసి అనగా**
1. నేషనల్ రెసిడెన్షియల్ బేస్డ్ సెంటర్స్
2. నాన్ రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కోర్స్
3. నేషనల్ రిహాబిటేషన్ బేస్డ్ సెంటర్స్
4. నాన్ రిహాబిటేషనల్ బేస్డ్ కోర్స్

**6. క్రింది వానిలో సరికాని జత**
1. సమరూప మూలకాల సిద్ధాంతం – థరస్టన్
2. సామన్యీకరణ సిద్ధాంతం – చార్లెస్ జడ్
3. ఆదర్శాల సిద్ధాంతం – బాగ్లే
4. ట్రాన్స్ పొజిషన్ సిద్ధాంతం – గెస్టాల్ట్ వాదులు

**7. పెరుగుదలకు సంబంధించినది**
1. ప్రాగుక్తీకరించవచ్చును
2. నిరంతర ప్రక్రియ
3. మాపనం చేయవచ్చు 4. సమగ్రమైనది.

**8. పిల్లల గ్రాహ్యక పరీక్ష క్రింది వయస్సు వారికి ఉద్దేశించబడినది**
1. 6–10 సంవత్సరాలు
2. 2–13 సంవత్సరాలు 3. 3–10 సంవత్సరాలు
4. 5–12 సంవత్సరాలు

**9. నిష్పాదన పరీక్షకు ఉదాహరణ**
1. భాటియా ప్రజ్ఞ పరీక్ష
2. బినే–సైమన్ పరీక్ష 3. ఆర్మీ–ఆల్ఫా పరీక్ష
4. వెష్లర్ ప్రజ్ఞా పరీక్ష

**10. నిర్నింబంధిత ఉద్దీపనకు, నిబంధిత ఉద్దీపనను జోడించి నిబంధిత ప్రతిస్పందనను బలపడేటట్లు చేయడం**
1. అయత్న సిద్ధ స్వాస్థ్యం
2. ఉన్నత క్రమ నిబంధన
3. పునర్బలన నియమం
4. సాధారణీకరణ నియమం

**11. డౌన్స్ సింద్రోమ్ అనేది**
1. క్రోమోజోముల లోపం
2. థైరాయిడ్ లోపం 3. ఎంజైమ్ లోపం
4. నరాల బలహీనత

**12. వారసత్వ సంక్రమణకు మూలకారణం**
1. హార్మోన్ 2. డిఎన్ఎ
3. సైటోప్లాజమ్ 4. ఎంజైమ్స్

**13. క్రింది వానిలో మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు అందజేసే సంస్థ కానిది**
1. కోర్సు ఎరా 2. ఉడాసిటీ
3. ఖాన్ అకాడమీ 4. ఎడ్‌రా

**14. ప్రత్యక్షంనకు సంబంధించి సరికాని ప్రవచనం**
1. సమన్వయ ప్రక్రియ
2. అవధాన, ఆలోచన ఇమిడి ఉంటాయి
3. నిశిత పరిశీలన ఉండదు
4. నేరుగా నిర్ధారించలేము.

**15. శిశువు ముందు క్రేయాన్‌లను పట్టుకోవటం, తరువాత ఆకారాలు చిత్రించడం అనేది క్రింది వికాస నియమాన్ని సూచిస్తుంది.**
1. వికాసాన్ని ప్రాగుక్తీకరించవచ్చును.
2. వికాసం పరస్పర సంబంధంగా కొనసాగును
3. వికాసం ఒక ఖచ్చితమైన దిశగా కొనసాగును.
4. వికాసం సాధారణ దిశ నుండి నిర్దిష్ట దిశగా సాగును.

**16. అభ్యసనం మందకొడిగా జరిగే దశ**
1. పీఠభూమి దశ 2. ప్రారంభ దశ
3. చాంచల్య దశ 4. లాక్షణిక దశ

**17. ఆర్‌టిఇ యాక్ట్ 2009 చట్టంలో ఉన్నవి**
1. 5 అధ్యాయాలు, 32 సెక్షన్‌లు
2. 6 అధ్యాయాలు, 30 సెక్షన్‌లు
3. 7 అధ్యాయాలు, 38 సెక్షన్‌లు
4. 3 అధ్యాయాలు, 21 సెక్షన్‌లు

**18. పొదుపు గణన సూత్రం**
1. (మొత్తం అభ్యసన ప్రయత్నాలు – తప్పు అభ్యసన ప్రయత్నాలు/ మొత్తం అభ్యసన ప్రయత్నాలు) ×100
2. (పునరభ్యసన ప్రయత్నాలు–అసలు ప్రయత్నాలు/ అసలు ప్రయత్నాలు)×100




3. (మొత్తం అభ్యసన ప్రయత్నాలు–ఒప్పు అభ్యసన ప్రయత్నాలు/మొత్తం అభ్యసన ప్రయత్నాలు)×100
4. (అసలు ప్రయత్నాలు–పునరభ్యసన ప్రయత్నాలు/ అసలు ప్రయత్నాలు)×100

**19. "విద్య ద్విధృవ ప్రక్రియ" అన్నవారు**
1. జాన్‌డ్యూయి 2. పియర్సన్
3. జాన్ ఆడమ్స్ 4. ఒ.బి. స్మిత్

**20. ఎన్‌ఇపి–2020 ప్రకారం మాధ్యమిక దశ వయస్సు**
1. 11–14 సంవత్సరాలు
2. 14–18 సంవత్సరాలు
3. 8–11 సంవత్సరాలు
4. 16–18 సంవత్సరాలు

**21. చైల్డ్ లైన్ టోల్‌ఫ్రీ నెంబరు**
1. 104 2. 1234
3. 108 4. 1098

**22. క్రింది వానిలో ఉన్నత స్థాయి మానసిక ప్రక్రియ**
1. ప్రశ్నించడం 2. విశ్లేషించడం
3. పరిశీలించడం 4. పోల్చడం

**23. పాఠశాల స్థాయిలో పిల్లలు ఉత్తీర్ణులు కాకపోవటానికి కారణాలను జాన్‌హోల్ట్ అనే విద్యావేత్త ఎ,బి,సి లుగా వివరించాడు. ఇందులో ఎ,బి,సిలు అనగా**
1. ఎ–ఎఫ్రైడ్, బి–బోర్‌డమ్, సి–కన్‌ఫ్యూజన్
2. ఎ–ఎచీవ్‌మెంట్, బి–బేసిక్, సి–కమ్యూనికేషన్
3. ఎ–ఎట్రాక్టివ్, బి–బేస్, సి–క్లాసిఫికేషన్
4. ఎ–ఏవరేజ్, బి–బెస్ట్, సి–చిల్డ్రన్ హూ నీడ్స్ సపోర్ట్

**24. 1 వైబి విలువ**
1. 1024 ఇబి 2. 1024 టిబి
3. 1024 జిబి 4. 1024 జడ్‌బి

**25. ప్రేరేపిత విస్మృతి అనేది క్రింది రక్షక తంత్రము**
1. ప్రక్షేపణం 2. హేతుకీకరణం
3. దమనం 4. విస్థాపనం

**26. పూర్వ వయోజన దశలో కనిపించే సద్గుణం (ఎరిక్‌సన్ ప్రకారం)**
1. ప్రేమ 2. విశ్వసనీయత
3. సంరక్షణ 4. సూక్ష్మబుద్ధి

**27. క్రింది వానిలో భాషా నైపుణ్యం కానిది**
1. వినడం 2. మాట్లాడడం
3. ప్రశ్నించడం 4. కథలు చెప్పడం

**28. విద్యార్థులు అర్థం చేసుకోకుండా సంస్కృత శ్లోకాలు వల్లించడం**
1. నిష్క్రియాత్మక స్మృతి
2. తార్కిక స్మృతి 3. బట్టీ స్మృతి
4. స్వల్పకాలిక స్మృతి

**29. 'సంధి దశ' అని పిలిచే దశ**
1. నవజాత శిశువు దశ 2. శైశవ దశ
3. పూర్వబాల్య దశ 4. కౌమార దశ

**30. నైతిక తీర్పులను చేసే నియంత్రణశక్తి అధికంగా అంతర్లీనం అయ్యే కోల్‌బర్గ్ నైతిక వికాస దశ**
1. 4వ దశ 2. 3వ దశ
3. 6వ దశ 4. 5వ దశ

**31. కుక్షిని నిఖిల జగంబుల**
**నిక్షేపము జేసి ప్రళయ నీరధి నడుమన్**
**రక్షక వటపత్రముపై**
**దక్షత పవళించునట్టి ధన్యుడు కృష్ణా!**
**'వటపత్రము' అనగా**
1. రావి ఆకు 2. మర్రి ఆకు
3. తమలపాకు 4. అరటాకు

**32. 'ఎదలోపలి యెదలో నెమ్మదిలో జీవిత రహస్య మార్గమ్ములలో' నుండి పుట్టినది భావకవిత. దీనినొక ప్రత్యేక మార్గముగా ననుష్ఠించినవారు నవ్య కవులే. కనుక దెనుగు సారస్వతమునకు సంబంధించినంతవరకీ భావకవిత యొక నూతన ప్రక్రియ యనియు నీ యుగము యొక్క విలక్షణత యనియు నంగీకరింపక తప్పదు.**
**పై గద్యాన్ని అనుసరించి అసత్యాన్ని గుర్తించండి.**
1. భావ కవిత నూతన ప్రక్రియ
2. భావకవిత ఈ యుగానికి విలక్షణత
3. భావకవితను ప్రత్యేక మార్గముగా అనుష్ఠించింది నవ్యకవులు
4. జీవిత రహస్య మార్గాల నుండి భావకవిత పుట్టలేదు.

**33. మన భారతీయలిపి కూడా చాలా ప్రాచీనమైనదని, చిత్రలిపి నుంచే స్వతంత్రంగా పరిణమించినదని పలువురు ప్రాచ్య పాశ్చాత్య విద్వాంసుల విశ్వాసం. మనకు ప్రాచీనతమ సాహిత్యమైన ఋగ్వేదంలోను, శతపథ బ్రాహ్మణంలో ఉన్న అక్షర, వర్ణ చర్చను బట్టి మనకు లేఖన పద్ధతి ఉండి ఉంటుందని ఊహించడానికి అవకాశముంది. క్రీస్తుకు పూర్వం 8వ శతాబ్ది వాడైన పాణిన్యాచార్యుడు అష్టాధ్యాయిలో లిపి, లిపికర శబ్దాలను, యవనానీ అనే లిపి విశేషాన్ని తెలిపాడు.**
**భారతీయ లిపికి మూలం**
1. లిపికర 2. గుప్తలిపి
3. చిత్రలిపి 4. స్వర్ణలిపి

**34. కాదు సుమీ దుస్సంగతి**
**పోదుసుమీ కీర్తికాంత పొందిన పిదపన్**
**వాదు సుమీ యప్పిచ్చుట**
**లేదు సుమీ సతుల వలపు లేశము సుమతీ!**
**పై పద్యంలో కలహానికి కారణమయ్యేది**
1. చెడు స్నేహం 2. అప్పునిచ్చుట
3. కీర్తికాంత 4. లేశము

**35. ఇదంతా చూస్తూ నిలబడిపోయాను నేను. ఈ వాక్యంలో 'చూస్తూ' అనేది**
1. అప్యర్థకం 2. క్త్వార్థకం
3. చేదర్థకం 4. శత్రర్థకం

**36. 'వలనన్, కంటెన్, పట్టి' అనేవి**
1. ద్వితీయా విభక్తి ప్రత్యయాలు
2. తృతీయా విభక్తి ప్రత్యయాలు
3. షష్ఠీ విభక్తి ప్రత్యయాలు
4. పంచమీ విభక్తి ప్రత్యయాలు

**37. 'అంగట్లో అరువు తల మీద బరువు' అనేది ఒక**
1. సామెత 2. కళారూపం
3. జాతీయం 4. పొడుపుకథ

**38. 'పరోపకారం' ఇతివృత్తంగా గల పాఠం**
1. ఏ దేశమేగినా 2. ఇల్లలకగానే
3. ఆకుపచ్చశోకం 4. తీర్పు

**39. 'చిత్రం గురించి వివరించు' అనేది**
1. విధ్యర్థక వాక్యం 2. ఆశీరర్థక వాక్యం
3. ప్రశ్నార్థక వాక్యం 4. వ్యతిరేకార్థక వాక్యం

**40. నన్నయ వీరి ఆస్థాన కవి**
1. మనుమసిద్ధి 2. ప్రౌఢదేవరాయలు
3. నారాయణ భట్టు 4. రాజరాజ నరేంద్రుడు

**41. 'ఆయతి' పదానికి అర్థం**
1. సిద్ధం 2. ప్రభావం
3. పరిగెత్తు 4. పెదవి

**42. 'ఈ మహారాజు సాక్షాత్తూ పరమేశ్వరుడే' ఈ వాక్యంలోని అలంకారం**
1. స్వభావోక్తి 2. ఉత్ప్రేక్ష
3. ఉపమా 4. రూపక

**43. 'మానవా నీ ప్రయత్నం మానవా' అనేది**
1. ఛేకాను ప్రాసాలంకారము
2. లాటాను ప్రాసాలంకారము
3. యమకాలంకారము 4. శ్లేషాలంకారము

**44. 'శీతోష్ణం' అనే పదం ఈ సమాసానికి సంబంధించినది**
1. ద్వంద్వ సమాసం
2. నఞ్ తత్పురుష సమాసం 3. ద్విగు సమాసం
4. విశేషన ఉభయపద కర్మధారయ సమాసం

**45. 'తీర్పు' పాఠ్యాంశం ఈ గ్రంథం నుండి స్వీకరించడమైనది.**
1. ఉదయశ్రీ 2. కరుణశ్రీ
3 విజయశ్రీ 4. తెలుగుబాల శతకం

**46. 'ఉదకము' పదానికి పర్యాయపదాలు**
1. వనము, జనుము
2. సలిలము, జలము 3. తగరము, సీసము
4. తల్పము, కల్పము

**47. 'తోయజము' పదానికి వ్యుత్పత్త్యర్థం**
1. భూమి నుండి పుట్టునది
2. పద్మములకు నిలయమైనది
3. నీటియందు పుట్టినది
4. శాలము నుండి జనించునది

**జవాబులు :**
1)2, 2)3, 3)4, 4)4, 5)2, 6)1, 7)2, 8)3, 9)1, 10)3, 11)1, 12)2, 13)4, 14)3, 15)4, 16)3, 17)3, 18)4, 19)3, 20)2, 21)4, 22)2, 23)1, 24)4, 25)3, 26)1, 27)3, 28)3, 29)4, 30)3. 31)1, 32)4, 33)3, 34)2, 35)4, 36)4, 37)1, 38)4, 39)1, 40)4, 41)2, 42)4, 43)3, 44)4, 45)2, 46)2, 47)3

# అన్ని వర్గాలను నిరుత్సాహ పరిచిన రాష్ట్ర బడ్జెట్

**– వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫయాజ్**



**ఆదోని, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలను నిరుత్సాహ పరిచిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి ప్రజలకు ఆశలను కలిగించింది. కానీ ఇప్పుడు ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత ఆ హామీలను పూర్తిగా విస్మరించి, వాగ్దానాలను పూర్తిగా తుంగలో తొక్కింది. సూపర్ 6లో భాగంగా, 18–19 సంవత్సరాల మధ్య ప్రతి మహిళకు రూ. 15వేలు, ప్రతి నెల ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు రూ. 3వేలు భృతి, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 50 సంవత్సరాలు నిండినవారికి పెన్షన్, కాపు నేస్త పథకం కింద ప్రతి సంవత్సరం రూ. 30వేలు, ఆటో, టిప్పర్ డ్రైవర్లకు రూ. 15వేలు ఆర్థికసహాయం వంటి ఇలా అన్ని వర్గాలకు సరైన కేటాయింపులు చేయలేదన్నారు.

# మార్చి 9 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికకోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ ఆదివారం శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆవరణలోని శ్రీ స్వామి వివేకా నంద ఆడిటోరియంలో జిల్లా స్థాయి17 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్‌సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, కార్యదర్శిజి.రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 8వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్‌లోఎంట్రీలు నమోదు చేసుకోవాలని తెలిపారు .ఇతర వివరాలకు 90104 51585 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

# తహశీల్దార్ కార్యాలయంలో ఇద్దరు వీఆర్‌వోలకు పదోన్నతి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామ వీఆర్‌వోగా పని చేస్తున్న బాబుమీయాకు ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ రెవెన్యూ కార్యాలయం లో, గుమ్మడాపురం గ్రామ వీఆర్‌వో పని చేస్తున్న మౌళాలికి ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పదోన్నతి వచ్చినట్లు తహసీల్దార్ ఉమారాణి తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది పదోన్నతి పొందిన బాబుమియా, మౌళాలిలను ఘనంగా సన్మానించడం జరిగింది. దుశ్శాలువాలు వేసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇద్దరు వీఆర్‌వోలుగా మండలంలో సుదీర్ఘకాలం పని చేసి ప్రజల మన్ననలు పొందినట్లు తహసీల్దార్ ఉమారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, వీఆర్‌వోలు, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



సన్మానం చేస్తున్న తహసీల్దార్ ఉమారాణి

# చంద్రమౌళీశ్వర స్వామి దర్శించుకున్న గిత్త

**-: ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే -: ఎమ్మెల్యే సన్మానం చేసిన గ్రామ సర్పంచ్**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని బిజినివేముల గ్రామం లో శనివారం భక్తుల కొంగు బంగారం అయినా శ్రీశ్రీశ్రీ కాశీ చంద్రమౌళీశ్వర స్వామిని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య దర్శించుకున్నారు. ముందుగా గ్రామ సర్పంచ్ రవి యాదవ్ ఆధ్వర్యంలో భాజా భజంత్రీల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ మెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్ పూలమాలవేసి దృశ్యాలువ తో సన్మానించారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి... ఎమ్మెల్యే అఖిలప్రియ



బ్రహ్మోత్సవాల రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఈ నెల 3 నుండి జరగనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించారు. శనివారం అహోబిలంలో జరిగిన బ్రహ్మోత్సవ ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో కలసి కట్టుగా పని చేయాలని కోరారు. రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ , పోలీస్ శాఖ తదితర అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష జరిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో విశ్వనాధ్, మఠం మేనేజర్ మురళీధరన్, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, వైకుంఠం, ప్రధాన అర్చకులు వేణుగోపాలన్, డి ఈ రవికాంత్ చౌదరి, రూరల్ ఎస్సై హరిప్రసాద్, మనీ యార్ లు సౌమ్య నారాయన్, సుదర్శన్ లు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఫారెస్ట్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాహనదారులు మోటారు వాహన చట్టాన్ని అనుసరించి నిబంధనలు పాటించాలి

**:– ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్**

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** వాహనదారులు మోటారు వాహన చట్టాన్ని అనుసరించి కచ్చితంగా నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్,కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ ఉత్తర్వుల మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ 1-3-2025వ తేదీ నుండి సవరించిన మోటారు వాహనాల చట్టం అమలులోకి వచ్చిందని వాహనాలపై ప్రయాణించే వాహన చోదకులు నిబంధనలు తప్పక పాటించాలని లేనియడల భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుంద న్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక సీట్లో



కూర్చున్న వ్యక్తి కూడా కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలపై ఉన్న చలానాలు 90రోజుల్లోగా జరిమానా కట్ట కుండ పెండింగ్‌లో ఉంటే సదరు వాహనం సీజ్ చేసేలా చర్యలు తీసుకోబడునని తెలిపారు. వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన అని ప్రతాలను పోలీసులు అడిగిప్పుడు చూపించాలన్నారు. లేనిచో జరిమానాలు వేయబడునని తెలియజేశారు.

# రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్న సిఎం చంద్రబాబు– ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**కల్లూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ 30వ వార్డు షరీన్ నగర్,సుంకులమ్మ దేవాలయం నందు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,యువ నాయకుడు గౌరు జనార్థన్‌రెడ్డిలు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గాడి తప్పిన పాలనను సిఎం చంద్రబాబు నాయుడు ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికి ఆమోద యోగ్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, 31వ వార్డు ఇంచార్జ్ శైలజ యాదవ్,కార్పొరేటర్ జయరాం,వార్డు నాయకులు పుల్లయ్యగౌడ్,జనసేన నాయకులు తిరుమల్,భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరావు, రామకృష్ణ, వీరేంద్ర కుమార్,తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్‌గౌడ్,జిల్లా కార్యదర్శి కేతురు మధు,సచివాలయ ఉద్యోగులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



వికలాంగుడికి పెన్షన్ అందచేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

# నీలితొట్ల వీధిలో పర్యటించిన బుడ్డా శైలజ

**– మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే అన్ని విధాలుగా ఆదుకుంటారు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నీరు కలుషితమైందని భయభ్రాంతులకు గురవుతున్న నీలితొట్ల వీధిలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సతీమణి బుడ్డా శైలజ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీలితొట్ల వీధిలో మృతి చెందిన బషిరూన్, రహంతుల్లా కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆర్థికంగా ఆదుకుంటారని అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం పనులు ముమ్మరం చేయాలని ఎమ్మెల్యే బుడ్డా అధికారులను ఆదేశించడం జరిగిందని, అలాగే వైద్య ఆరోగ్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి వైద్యసేవలందించేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. పట్టణంలో మరమ్మత్తులకు గురైన పైపు లైన్‌లను బాగు చేసి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారని అన్నారు. పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే అండగా ఉంటారని, ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఈమె వెంట టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు వేణు, శివప్రసాద్ రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్లాపురం బాష, కలిముల్లా, సుబ్బరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**గడివేముల ట్రాఫిక్ సమస్యకు బైపాస్ తో పరిష్కారం**

**ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి చొరవతో ట్రాఫిక్ సమస్యకు చెక్**

**రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న మొదటి సమావేశంలోని నిధుల మంజూరు**

**గడివేముల మేజర్ న్యూస్ :** గడివేముల మండల కేంద్రమైన గడివేములకు ఎన్నో దశాబ్దాలు నుండి ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న మండల ప్రజలకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు నందికొట్కూర్ టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి చొరవతో మండల ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మాట తప్పకుండా నెరవేర్చారని తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్న మొదటి బడ్జెట్ సమావేశంలోనే గడివేములకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని సీనియర్ టిడిపి నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సీతారామిరెడ్డి విలేకరుల సమావేశంలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన గడివేముల ట్రాఫిక్ సమస్య పరిష్కరించలేదని కేవలం ఎన్నికల పూర్తయి 8 నెలల లోపే బైపాస్ రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించడం హర్షదగ్గ విషయం అన్నారు. త్వరలోనే సంబంధిత అధికారులు పరిరక్షించి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే అలగనూరు రిజర్వాయర్ నిర్మాణానికి దాదాపు 39 కోట్ల రూపాయల నిధులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. త్వరలోనే టెండర్లను పూర్తి చేసి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. మండల ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే పనులను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. నంద్యాల నుంచి నందికొట్క కు వెళ్లాలంటే గడివేముల మీదనే వెళ్లాలి దీనివల్ల జిందాల్ వాహనాలు అధికంగా రావడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడేవారు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగి మరణించారని తెలిపారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో గడివేములలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని తెలిపారు. అలగనూరు రిజర్వాయర్ నిర్మాణంతో మండలంలోని దాదాపు పది గ్రామాల ప్రజలకు సాగునీటికి, తాగు నీటికి ఇబ్బంది ఉండదని మండల టిడిపి నాయకులు తెలిపారు. అలాగే త్వరలోనే బొల్లావరం నుండి పైబోగుల గ్రామానికి రోడ్డు నిర్మాణం త్వరలోనే చేపడతారని తెలిపారు. కర్నూలుకు వెళ్లే రహదారిలో గడివేముల నుండి బ్రాహ్మణ పల్లె వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మండలానికి శాశ్వతంగా పరిష్కారమయ్యే ట్రాఫిక్ సమస్యను మరియు అలగనూరు రిజర్వాయర్ కట్ట సమస్య పరిష్కారం కావడంతో కూటమిప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికు మరియు గౌరు వెంకట్ రెడ్డి కు మండల ప్రజల నుంచి సీనియర్ టిడిపి నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సీతారాం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకులు దేశం నారాయణరెడ్డి, గిరిబాబు, సుకుమాచారి, జయప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్ బాషా, షణ్ముఖ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గణేష్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పంట రామచంద్రారెడ్డి, కంది శ్రీనివాసులు, అంగజాల శ్రీనివాస్ యాదవ్, సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మీదేవి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

సూర్య

ఆదివారం | 02 మార్చి 2025

## నేడు గోద రంగనాయకి శ్రీరంగనాథుల వార్షిక బ్రహ్మోత్సవాలు

**:- ఆలయ ద్వితీయ వార్షికోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన టీజీ వెంకటేష్**



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** నేటి నుండి 8వ తేదీ వరకు నగర శివారు ప్రాంతంలో ఉన్న గోద రంగనాయకి సమేత శ్రీ రంగనాథస్వామి ఆలయ 2వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మారం నాగరాజు గుప్త తెలిపారు. శనివారం నగరంలోని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ నివాసంలో ఆలయ బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రంగనాథ స్వామి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రతిరోజు ఉదయం, రాత్రి వాహన సేవ కార్యక్రమాలు ఉంటాయని అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేస్తామని ఆలయ కమిటీ సభ్యులు శేషఫణి, భూమా కృష్ణమోహన్‌రావులు వెల్లడించారు.

## గాయపడిన విద్యార్థినినీ పరామర్శించిన జిల్లా కలెక్టర్

**:- మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించిన కలెక్టర్**



విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** సి బెళగల్ మండలం పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువతున్న విద్యార్థిని శ్రీలేఖ మీద చెట్టు విరిగి పడడంతో గాయాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినిని పరామర్శించారు. పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో మీటింగ్ జరుగుతుండగా హఠాత్తుగా పక్కనున్న చెట్టు కూలిపోయి విద్యార్థుల మీద పడడంతో 8వ తరగతి చదువుతున్న శ్రీలేఖ అనే విద్యార్థిని నడుముకు గాయాలు కాగా మరో 6మందికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్ భాషా విద్యార్థినిని పరామర్శించి విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందచేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్,వైద్యులను ఆదేశించారు. తల్లిదండ్రులతో మాట్లాడి ఆందోళన చెందవద్దని విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. కలెక్టర్ వెంట సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, వైద్యులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో రజకులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి

**:- ఏపి రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి**



మంత్రి లోకేష్‌కు సమస్యను విన్నవిస్తున్న సావిత్రి

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** బడ్జెట్‌లో బిసిలకు కేటాయించిన నిధుల్లో కొంత నిధిని ప్రత్యేకంగా రజకులకు కేటాయించాలని ఏపి రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. శనివారం మంత్రాలయం పర్యటనకు వచ్చిన నారా లోకేష్‌ను ఆమె కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునిక దోబీ ఘాట్‌లను నిర్మించాలని, రజక వృత్తిదారులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ 150యూనిట్ల నుంచి 250యూనిట్లకు పెంచాలని కోరారు. అలాగే దేవస్థాన పాలక వర్గంలో నాయిబ్రాహ్మణులకు ప్రత్యేక జీఓతో కల్పించిన డైరెక్టర్లుగా చోటు కల్పించాలని విన్నవించారు. ఆమె తీసుకొచ్చిన సమస్యలపై బిసి శాఖ మంత్రితో అమరావతికి వచ్చి కలవాలని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.

## 91 శాతం పింఛన్లు పంపిణీ

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలో ఫిబ్రవరి నెలకు సంబంధించి సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం సాయంత్రానికి 91 శాతం పూర్తి అయినట్లు ఎంపిడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలం మొత్తం 3808 పింఛన్లు ఉండగా 3468 మందికి రూ.1,46,3600 పంపిణీ చేశామని అన్నారు. మిగిలిన వారికి సోమవారం పింఛన్లు అందజేయడం జరుగుతుందని అన్నారు.

## కర్నూలు జిల్లాకు .. శ్రీ రాఘవేంద్రస్వామి ఆశీస్సులు .. కూటమి పాలన తోడ్పాటు

**– విద్యాశాఖ మంత్రి నారాలోకేష్**



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా వాసులు మంత్రాలయంలోని బృందావనంలో కొలువైన శ్రీ రాఘవేంద్రస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటుతో సంతోషంగా ఉండాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం రాఘవేంద్ర స్వామి గురు వైభోత్సవోత్సవాలు ఆరంభంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉంజల సేవ మండపంలో పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు మంలింర లోకేష్‌బాబును సాదరంగా ఆహ్వానం పలికారు. శాలువ కప్పి ఫల మంత్రాక్షితలతో ఆవీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర సమయంలో మా అమ్మ భువనేశ్వరి రాఘవేంద్రస్వామి దర్శనం చేసుకోవాలని చెప్పారని అప్పుడు వచ్చి రాఘవేంద్రస్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో చాలామంది వలసలు వెళ్తున్నారని, వలసల నివారణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి శ్రీ గురువులు అయిన రాఘవేంద్రుల ఆశీర్వాదంలో ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అద్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి, ఎంపి పంచలింగాల నాగరాజు, ఎమ్మెల్సీ బిటి నాయుడు, మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి, రామకృష్ణరెడ్డి , ప్యాలకుర్తి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు

**నగరపాలక అధికారులతో మంత్రి టి.జి. భరత్ సమీక్ష**
**నగర ప్రగతికి ప్రణాళికలు రూపొందించండి**
**పారిశుద్ధ్యం, కుక్కల సమస్య పరిష్కారానికి దృష్టి సారించండి**
**అభివృద్ధి పనులను గడువులోపు పూర్తి చేయాలి**



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి టిజి.భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** వచ్చే వేసవిలో నగరంలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలోమంత్రి నగరపాలకఅధికారులతోసమీక్ష నిర్వహించారు. స్మార్ట్ సిటీకి ధీటుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రగతి ప్రణాళికలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత గడువులోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కార్పొరేషన్ పరిధిలోని 52 వార్డుల్లో ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుం డా, అవసరమైన ముందస్తు చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలని, కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సల రోజువారీ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెత్తా సేకరణ వాహనాల కొరత ఉన్నందున, మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని, ఫిర్యాదులు రాకుండా ముందుగానే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, రహదారుల నిర్మాణం, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తగు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి అర్హులందరికీ అందేలా అధికారులు సమన్వయం చేసుకోవాలనిసూచించారు.కార్యక్రమంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓ జునైద్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర్ణలత, రామకృష్ణ, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ నిరాశజనకంగా ఉంది..

**:- సూపర్‌సిక్స్ హామీల ఊసే లేదు**
**:- వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్రరెడ్డి**



మాట్లాడుతున్న తెర్నేకల్ సురేంద్రరెడ్డి

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** ఐదు కోట్ల ఆంధ్ర ప్రజానీకానికి ఆశలు ప్రతిభించేవిధంగా బడ్జెట్ ఉండాల్సి ఉండగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్రరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ హామీలతో ముందుకొస్తే ప్రజలు నమ్మి పట్టం కట్టడం జరిగిందని హామీలు నెరవేర్చుటకు రెండో బడ్జెట్‌లో కూడా ఎలాంటి కేటాయింపులు లేకపోవడం దారుణమన్నారు. ఉద్యోగం రానివారికి రూ.3వేలు నిరుద్యోగ భృతి, తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15వేలు, అన్నదాన సుఖీభవ కింద రూ.20వేలు, 18సం॥లు నిండిన మహిళలకు నెలకు రూ.1500లు చొప్పున, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పిన సూపర్ సిక్స్ హామీల్లో ఏ ఒక్కదానికి కూడా బడ్జెట్ కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోతే వైసిపి ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రూ.300కోట్లు కేటాయించడం జరిగిందని ఈ ప్రభుత్వం దానిని పట్టించుకోలేదన్నారు. కర్నూలు జిల్లాలో సాగు చేస్తున్న మిరప, వేరుశనగ,పత్తి ,టమోటా పంటలకు మద్దతు ధర ఇచ్చే విధంగా కేటాయింపులు కానీ ప్రభుత్వ భరోసా కానీ కనబడలేదని మండిపడ్డారు. ఎన్నో ఆశలతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తే అన్ని రంగాలకు అరకొరగానే బడ్జెట్ కేటాయింపులు బాధాకరమని తెర్నేకల్ సురేంద్రరెడ్డి అన్నారు.

## మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

**మంత్రాలయంరూరల్,మేజర్‌న్యూస్ :** అశేషజనుల ఆరాధ్య దైవం రాఘవేంద్రస్వామి కొలువై శ్రీ మఠంలో గురు భక్తిత్సవాలు ఆరంభానికి విచ్చేసిన మంత్రి లోకేష్ శనివారం ఉదయం హెలిక్యాప్టర్ ద్వారా బయలుదేరి 9.35నిమిషాలకు మంత్రాలయం చేరుకున్నారు.ఆయనను జిల్లా కలెక్టర్ రంజిత్ బాష, జాయింట్ కలెక్టర్ నవ్య,ఎంపి నాగరాజు, ఎమ్మెల్సీ బి.టి. నాయుడు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, ఎమ్మెల్యేలు దస్తగిరి, కె.ఈ శ్యాంబాబు, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాగేశ్వర యాదవ్, కెఈ ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పూల బొకేలు అందజేసి ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా మంత్రి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా మఠంకు చేరుకున్నారు. మంత్రికి మఠం అధికారులు ఘనస్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుండి అందరిని పలుకరించుకుంటూ , అభివాదం చేస్తూ శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిదానం చేరుకున్నారు. అక్కడ ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకున్నారు. అక్కడినుండి శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజల్లో పాల్గొని మఠం పీఠాధిపతి ఆశీర్వాదం పొంది రాఘవేంద్రస్వామి ప్రశస్తి అవార్డులను స్వీకరించారు. మఠంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. అనంతరం మఠం నిర్మించిన కారిడార్‌ను మంత్రి ప్రారంభించారు. మధ్యాహ్నం 1255 నిమిషాలకు హెలిప్యాడ్‌లో తిరిగి వెళ్ళిపోయారు.





